క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాదెండ్ల: గణపవరం సెక్షన్ పరిధిలోని గొరిజవోలు గ్రామంలో విద్యుత్ కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు డీఈఈ అశోక్‌కుమార్ తెలిపారు. విని యోగదారులు గమనించాలని కోరారు.

విద్యార్థులపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

ఈపూరు: విద్యార్థులు చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిప్యూటీ డీఈవో వేణుగో పాల్ అన్నారు. మండలంలోని ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లతో సమీక్షించారు. పలు సూచనలు కూడా చేశారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వారికి ఎప్పటికప్పుడు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశిం చారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చ టించారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకు న్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠ శాలకు హాజరై బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం రామానాయక్, ఉపాధ్యాయులు నూతనపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అవసరం




చిలకలూరిపేట: కౌలు రైతులు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని పల్నాడు జిల్లా వన రుల కేంద్రం శిక్షణ కో ఆర్డినేటర్ శివకుమారి తెలిపారు. మండలంలోని కావూరు గ్రామంలో గుర్తింపు కార్డులపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్డు పొందటం వల్ల ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో పత్తి, మిరప, కంది పంటలపై యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై జింకు, జిప్సమ్ ఇప్పించాల్సిందిగా రైతులు కోరారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయాధికారి టీ లత, రైతులు పాల్గొన్నారు.

సాతులూరులో రేషన్ డిపోలు ప్రారంభం



నాదెండ్ల: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పలువురు రేషన్ డీలర్లు రాజీనామా చేశారు. వారి స్థానంలో నూతనంగా డిపోలు పొందిన టీడీపీ కార్యకర్తలు రెండు రోజుల నుంచి రేషన్ షాపులు తెరుస్తున్నారు. గురువారం మండలం లోని సాతులూరు గ్రామంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ డిపోలను ప్రారంభించారు. ప్రస్తుతం డిపోల్లో ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. కార్డుదారులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ దిగ్గజం రోశయ్య



సత్తెనపల్లి: రాజకీయ దిగ్గజం, మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ఆదర్శప్రాయుడని గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు అన్నారు. గురువారం కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రోశయ్య సేవ లను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మద్ది వెంకటేశ్వరరావు, కొత్త రామకృష్ణ, చౌట శ్రీనివాసరావు, జవ్వాజి రామ్మోహన్‌రావు, దివ్వెల శ్రీనివాసరావు, నోముల వెంకటరమణ పాల్గొన్నారు.

చిన్నారుల్లో డయేరియా ప్రాణాంతకం



లంకెలకూరపాడు(ముప్పాళ్ల): చిన్నారుల్లో డయేరియా అతిప్రమాదకరమని, తల్లిదం డ్రులు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్ వైజర్ ఎం.జోస్పిన్ రాణి హెచ్చరించారు. లం కెలకూరపాడు గ్రామంలో స్టాప్ డయేరియా గురువారం నిర్వహించారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, విరోచనాలు అయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించా లన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ మనుతేజ, ఏఎన్‌ఎం సౌజన్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటం ప్రత్యేక అధ్యాయం

వినుకొండ(నూజెండ్ల): అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని నూజెండ్ల మండలం పెద్ద వరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారా మరాజు సాయుధ పోరాటం ఒక ప్రత్యేక అధ్యా యమని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు దిలీప్‌కుమార్, కొండలరావు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. బ్రిటీష్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం అం దించే లక్ష్యంతో తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి అన్నారు. ఆయన ధైర్యసాహ సాలు, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఉపాధిహామీ పథకం ఏపీవో పుష్పరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాష్‌నగర్‌లో...

నరసరావుపేట ఈస్ట్: ప్రకాష్‌నగర్‌లోని శ్రీతిలక్ మున్సిపల్ హైస్కూల్‌లో గురువారం శ్రీనాథ సాహితీ పరిషత్, ఆంధ్ర చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భం గా వక్తలు మాట్లాడుతూ, గిరిజనులను సమైక్య పరిచి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదురించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి అని కొనియా డారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి తిరుగు బాటు విప్లవ అధ్యాయంగా నిలిచిపోయిందని వివరించారు. కార్యక్రమంలో రంగస్థలి మాజీ అధ్యక్షుడు షేక్.బాజీ, పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుంభా నరసింహారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట్ల శంకరభారతీపురంలో....

నరసరావుపేట రూరల్: లింగంగుంట్ల శంకరభారతీ పురం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఎం.పార్వతి, స్కౌట్ మాస్టర్ పమ్మి వెంక టరెడ్డిలు మాట్లాడారు. అల్లూరి గురించి విద్యార్థు లకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం సత్యన్నారాయణ, టీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రకాష్‌నగర్‌లో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



నాదెండ్లలో అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు



పెద్దవరంలో సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



శంకరభారతీపురం హైస్కూలులో కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అర్హులైన కౌలు రైతులందరికీ కార్డులు

శావల్యాపురం: అర్హత కలిగిన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు అన్నారు. గురువారం స్థానిక రైతు భరోసా కేంద్రం లో ఏఓ మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 1,890 మందికి కార్డులు లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 580 మందికి అందించినట్లు వివరించారు. భూ యజమాని అంగీకారంతో కౌలు రైతులకు 11 నెలల కాలపరిమితితో కార్డులు మంజూరు చేస్తామ న్నారు. భూ యజమానికి రెండున్నర ఎకరాల సాగు భూమి ఉన్నప్పుడు అందులో ఎకరం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన రైతుకు కౌలు ఇస్తేనే ఎన్టీఆర్ రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా గ్రామాల్లో విచారణ చేసిన అనంతరం కౌలు రైతు లకు కార్డులు మంజూరు చేస్తారన్నారు. కార్డులు కలిగిన వారికి ప్రభుత్వ పరంగా బ్యాంకు రుణాలు, రాయితీలు, ప్రయోజనాలు అందుతాయని వివరిం చారు.

6న మండల పరిషత్ సమావేశం

నాదెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు. ఎంపీపీ తలతోటి రాణి అధ్యక్షతన జరిగే సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని కోరారు.

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళి



జనసేన పార్టీ కార్యాలయంలో రంగా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



సత్తెనపల్లి రోడ్డులోని విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



చెక్‌పోస్టు సెంటర్‌లో నివాళులు అర్పిస్తున్న రాధారంగా మిత్రమండలి, కాపు నాయకులు

నరసరావుపేట: వంగవీటి మోహనరంగా జయం తిని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పలువురు పార్టీ నాయ కులు ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షులు జీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. రంగా కులమతాలకి అతీతంగా పేదల తరపున పోరాడిన వ్యక్తి అన్నారు. ప్రజా నాయకుడని కొనియాడారు. కార్యదర్శి షేక్ అష్రఫ్ మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన యోధుడు మోహనరంగా అన్నారు. చెక్‌పోస్టు వద్ద రంగా విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. రొంపిచర్ల మండల అధ్య క్షులు అచ్చుల సాంబశివరావు, అళ్ళ శ్రీనివా సరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, తోట నరసిం హారావు, మేడిశెట్టి రామారావు, చిందుకూరి శ్రీని వాసరావు, మిరియాల సోము, నాయకురాలు జడ శ్రావణి పాల్గొన్నారు.

రాధారంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో..

సత్తెనపల్లి రోడ్డులోని మోహనరంగా విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. చెక్‌పోస్టు వద్ద అల్లంశెట్టి మోహనరావు కేకును కట్ చేశారు. కార్య క్రమంలో కాపు నాయకులు పోతుల శంకర్, ఏలూరు ప్రసాద్, రాయల శ్రీనివాసరావు, బెల్లం కొండ నారాయణ, నాగిశెట్టి శ్రీనివాసరావు, మిరియాల ఏడుకొండలు, రాధారంగ మిత్ర మం డలి అధ్యక్షులు పోతంశెట్టి రాము, అద్దేపల్లి ఆనంద్, గుప్తా , శ్రీకాంత్ బెల్లంకొండ అనిల్ పాల్గొన్నారు.

నాదెండ్ల పరిధిలో...

నాదెండ్ల: గణపవరం గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వ ర్యంలో మోహనరంగా జయంతిని ఘనంగా నిర్వ హించారు. గ్రామంలోని పోలేరమ్మ ఆలయం వద్ద రం గా, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలకు రంగా విశేష సేవలు అందించారన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్ తులం సుధాకర్, వైఎస్సార్ సీపీ రైతు విభాగం అధ్యక్షుడు వెంకటేష్, సుబ్బారావు, నాయకులు ఆము దాలపల్లి ఆంజనేయులు, రమేష్, పోతురాజు శ్రీనివా సరావు, కల్లేపల్లి కృష్ణంరాజు పాల్గొన్నారు.

చిలకలూరి పేటలో..

చిలకలూరిపేట: వంగవీటి మోహనరంగా పేదల పెన్నిధి అని వివిధ పార్టీలు, కాపు నాయకులు కొని యాడారు. పట్టణంలోని కాపు సంఘ కార్యాలయం లో గురువారం రంగా జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎలాంటి సహాయం కావాలని తలుపుతట్టినా ఆయన స్పందించి ఆదుకు నేవారని కొనియాడారు. మోహనరంగా ఆశయా లను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో కాపు నాయకులు తోట లక్ష్మీనారాయణ, గోవిం దు శంకర్ శ్రీనివాస్, మల్లెల శివనాగేశ్వరరావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, నాయకులు చోడవరపు రామారావు, ఆశా తులసీ నారాయణ, ఏనుగుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గణపవరంలో రంగా, వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చిలకలూరి పేటలో రంగా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కాలువకు మరమ్మతులు చేయాలని వినతి

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామం లో అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలో ఉన్న అన్నవర ప్పుడు మేజరు కాల్వ అధ్వానంగా మారినందున మరమ్మతులు చేయించాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా రైతులు నాగులపాటి రామాంజనే యులు, మానం ఏడుకొండలు మాట్లాడుతూ... వేల్పూరు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారి తాగు, సాగు అవసరాలకు ఈ మేజరు కాలువ నుంచి నీరు విడుదల అవుతుందని గుర్తుచేశారు. పిచ్చి మొక్కలు కాలువపై పెరగటం వల్ల నీటి పారుదలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉం దని పేర్కొన్నారు. గురువారం నరసరావుపేట ఎన్నెస్పీ డీఈ చాట్రగడ్డ రామారావును రైతులు కలిసి దీనిపై వినతిపత్రం అందజేశారు. ఈ కాలువ పరిధిలో 15 వేల ఎకరాల సాగు భూమి ఉందని, నీరు పూర్తిస్థాయిలో రాకపోతే చివరివి బీడు భూములుగా మారతాయని వాపోయారు. సత్వరమే మరమ్మతులు చేయించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



ఎన్నెస్పీ డీఈ రామారావుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

జూనియర్ ఇంటర్ తరగతులు ప్రారంభం

శావల్యాపురం : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికల జూనియర్ కళాశాల తరగతులు ప్రారం భమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొడ్డుపల్లి విజయలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీలకు అను భవం కలిగిన అధ్యాపకులు ఏడుగురిని ప్రత్యేకం గా నియమించినట్లు చెప్పారు. ప్రత్యేకంగా గ్రామాల్లో పర్యటించటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బాగా స్పందన వస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అధ్యాప కులు శ్రీనివాసరావు, సురేష్, గురుబాబు తదిత రులు పాల్గొన్నారు.



బోధిస్తున్న అధ్యాపకుడు శ్రీనివాసరాజు

ఇన్నర్ వీల్ క్లబ్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

చిలకలూరిపేట: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిల కలూరిపేట నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో గురువారం నిర్వహించారు. కార్యవర్గ అధ్యక్షురాలిగా గట్టు సరోజిని, కార్యదర్శిగా నార్నే జయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ఇన్నర్‌వీల్ అసోసియేషన్ మెంబర్ కోలా విజయలక్ష్మి పాల్గొన్నారు. అనం తరం పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ గట్టు రంగారావు, డాక్టర్ కృష్ణమోహన్‌లను ఘనంగా సన్మానించారు.



నూతన కార్యవర్గంతో సభ్యులు

పశుగ్రాసం విత్తనాల పంపిణీ



కారుమంచిలో జొన్నరకం విత్తనాలను అందిస్తున్న పశువైద్యాధికారి గుణధీర్



కర్లకుంటలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

శావల్యాపురం: పాడిరైతులు ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న పశుగ్రాసం విత్తనాలను సద్వి నియోగం చేసుకోవాలని కారుమంచి సెక్టారు పశు వైద్యాధికారి సోముల గుణధీర్ అన్నారు. గురు వారం మండలంలోని కారుమంచి గ్రామం పశు వైద్యశాలలో పాడిరైతులకు జొన్నరకం విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇక్కడి రైతులకు టన్ను విత్తనాలు వచ్చా యని, ఐదు కేజీల సంచి రూ.115 కు అందజేస్తు న్నట్లు తెలిపారు. ఒక్కో రైతుకు 20 కేజీల వరకు ఇస్తామన్నారు. పాడిగేదెల సంఖ్య ఆధారంగా అవసరమైన రైతులకు అదనంగా పశుగ్రాసం విత్తనాలు అందజేస్తామన్నారు.

రొంపిచర్ల : మండలంలోని కర్లకుంట పశు వైద్య శాలలో గురువారం రైతులకు సబ్సిడీపై గడ్డి జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో పశువైద్యాధికారి డాక్టర్ సాయి మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై గడ్డి జొన్నలు పంపిణీ చేస్తోందన్నారు. ఎకరానికి 20 కేజీల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. అనం తరం రైతులకు, పశుపోషకులకు గడ్డి జొన్నలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు సంవర్థక సహాయకులు నాగుల్ మీరా, రాజు, హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్‌ల వితరణ



అచ్చంపేట: స్థానిక సాంఘిక సంక్షేమ బీసీ బాలికల వసతి గృహానికి స్నేహ హస్తాలు ఫౌండేషన్ అందజేసిన నాలుగు సీలింగ్ ఫ్యాన్‌లను చెరుకుంపాలెం గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు తుమ్మా శౌర్రెడ్డి బీసీ బాలికల వసతి గృహం వార్డెన్ శైలజకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శౌర్రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు ప్రారంభమైనందున దోమల తీవ్రత ఎక్కు వగా ఉంటుందన్నారు. రాత్రిళ్లు దోమల బెడద నుంచి విద్యార్థులకు ఉపశమనం కలిగించేందుకు ఒక్కోటి రూ.3వేలు ఖరీదు సీలింగ్ ఫ్యాన్‌లను ఇచ్చినట్లు తెలిపారు. స్నేహహస్తాలు కో ఆర్డినేటర్ తాయి కరిము ల్లాబాబు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో డయేరియా దూరం



డయేరియా నివారణపై అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

అచ్చంపేట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డం, కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా అతి సార వ్యాధిని అరికట్టవచ్చని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.ఇన్నారావు తెలిపారు. డయే రియా మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని తాళ్లచెరువులో గురువారం అచ్చంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు వచ్చే నీళ్ల విరేచనాల నివార ణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లిదండ్రు లకు అవగాహన కల్పించారు. పిల్లలకు ఆగకుండా నీళ్ల విరేచనాలు అవుతున్నట్లయితే వెంటనే జింక్ మాత్రలు మింగించాలని, ఓఆర్ఎస్ తాగించాలని చెప్పారు. జింగ్ టాబ్లెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అన్ని పీహెచ్‌సీ సబ్ సెంటర్స్, అంగన్‌వాడి కేం ద్రాలు, ఆశావర్కర్స్ వద్ద అందుబాటులో ఉంచి నట్లు చెప్పారు. పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి పి.వెంకట్రావు పలు ఆరోగ్య సూత్రాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాం బాబునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ పార్వతి, సూప ర్‌వైజర్ బేబీరాణి, రామకోటమ్మ, రాధాకృష్ణ, దీప్తి, ఏఎన్‌ఎం సుశీల, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

భారత్ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద

సత్తెనపల్లి: చికాగోలో తన అద్భుతమైన ప్రసంగాన్ని అందించి భారత్ పేరు ప్రఖ్యాతులను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని నవ చైతన్య వివేక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నోముల వెంకట చలపతిరావు అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతిని పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. యువతకు స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. నిరుపేదలకు భరత మాత అన్నప్రసాద వితరణ పథకంలో చలప తిరావు ఆర్థిక సాయంతో 624వ రోజు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుదీర్ఘ కాలంగా భరత మాత అన్నప్రసాద వితరణ పథకం నిర్వహిస్తున్న దివ్వెల శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్ర మంలో నందా స్వామి, చిలకల శ్రీనివాసరావు, బాలనాగు శివ కోటేశ్వరరావు ఉన్నారు.



స్వామి వివేకానంద విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న చలపతిరావు

విద్యాసంస్థల బంద్ విజయవంతం



నరసరావుపేట ఈస్ట్: జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో కేంద్రం తీరును నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన తరగతుల బంద్ విజయవంతం అయిం ది. గురువారం పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాఠశా లలకు సెలవు ప్రకటించాయి. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థలను విద్యార్థి సంఘాల నాయకులు మూసివేయించారు.